నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

శుక్రవారం 20 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 20, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES




గోదావరిఖని: పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్, చిత్రంలో రామగుండం అభ్యర్థి కోరుకంటి చందర్, పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేతకాని, మాజీ ఎమ్మెల్సీ నారదాసు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే

- నిజాయితీ ఉంటే ఆరు గ్యారెంటీలను వారి పాలిత రాష్ట్రాల్లో అమలు చేయాలి
- సీఎం కేసీఆర్ పాలన దేశానికీ ఆదర్శం
- అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్
- పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకానితో కలిసి విలేకరుల సమావేశం

.. IVలో



# పేదింటికి ధీమా కేసీఆర్ బీమా

## బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో విప్లవాత్మక పథకం



- నిరుపేదలకు అండగా 'సామూహిక ఉచిత జీవిత బీమా'
- రైతు బీమా తరహాలో అమలుకు నిర్ణయం
- ఏ కారణంతో చనిపోయినా రూ.5లక్షల బీమా సొమ్ము
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో దాదాపు 10 లక్షల కుటుంబాలకు భరోసా

..మధ్యపేజీలో

### రూపాయి ఖర్చు లేకుండా బీమా



తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ పేద కుటుంబానికి ఉచితంగా ₹5 లక్షల బీమా ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం గొప్ప విషయం. నాకు ఇప్పటి దాకా ఏ బీమా పాలసీ లేదు. కేసీఆర్ పుణ్యాన ఐదు లక్షల బీమా వస్తది. ప్రభుత్వమే ఎల్ఐసీ ప్రీమియం చెల్లించి, మాకు రూపాయి ఖర్చు లేకుండా బీమా ఇస్తామని చెప్పడం హర్షణీయం. కేసీఆర్ సార్ మళ్లీ గెలువాలి. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడి పేదోళ్ల గోస తీర్చాలి.

-మేకల దేవేంద్ర, పెరకపల్లి, సుల్తానాబాద్ మండలం(పెద్దపల్లి)

రెక్కలను నమ్ముకొని రోజంతా కష్టం చేస్తేనే ఓ పేద కుటుంబం గడుస్తుంది. సమాజంలో నిలబడుతుంది. ఉన్నంతలో పిల్లల చదువైనా, మరే అవసరమైనా తీరుతుంది. కానీ ఆ ఇంటి పెద్దకు అనుకోకుండా ఏమైనా జరిగితే ఆ ఇల్లు ఆగమవుతుంది. రోడ్డున పడుతుంది. అప్పటిదాకా ఓ మాదిరి బతికిన కుటుంబమైనా.. ఏ ఆధారం లేక, ఆదరించే, ఆదుకునేవాళ్లు లేక పాతాళానికి పడిపోతుంది. ఇలాంటి కుటుంబాలకు ఓ ధైర్యాన్ని, ఓ ఆర్థిక అండను ఇచ్చేందుకు బీఆర్‌ఎస్ మరో విప్లవాత్మక పథకాన్ని తెస్తున్నది. రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ రైతు బీమా తరహాలో 'కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా'ను అమలు చేస్తామని తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. వ్యక్తి ఏ కారణంతో చనిపోయినా కుటుంబానికి రూ.5లక్షల బీమా వర్తింపజేస్తామని చెబుతుండగా, ఈ పథకంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో దాదాపు 10 లక్షల కుటుంబాలకు భరోసా దొరుకనున్నది.

..వివరాలు 2లో

- పెద్దపల్లి, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ)

# కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం

- పార్టీ బలోపేతానికి కృషిచేయాలి
- మంథని గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలి
- బీఆర్‌ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- పార్టీలో ముదిరాజ్ సంఘం నేతల చేరిక

.. IVలో



మంథని: పార్టీలో చేరిన మహాముత్తారం స్తంభంపల్లి(పీకే) గ్రామస్తులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

# జాతీయ యోగాలో పతకాల పంట పండించాలి

- రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్
- ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న కరీంనగర్
- ముగిసిన రాష్ట్రస్థాయి యోగా చాంపియన్‌షిప్ పోటీలు




కరీంనగర్: ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న కరీంనగర్ జిల్లా జట్టు క్రీడాకారులకు ట్రోఫీని అందిస్తున్న రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్

# బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల వణుకు

- పథకాలను చూసే పార్టీకి ఆదరణ
- పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- గులాబీ పార్టీలోకి 200 మంది కాంగ్రెస్ నేతలు
- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి రూరల్: క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరిన అప్పన్నపేట కాంగ్రెస్ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

.. 8లో

